ప్రచురణార్హమైన

# భారత దేశ సర్వోన్నత న్యాయస్థానము
# క్రిమినల్ అప్పీలు అధికార పరిధి
# క్రిమినల్ అప్పీలు నెం.644/2023

వికాస్ రాథి ...... అప్పీలుదారు

వర్సెస్

యు.పి.రాష్ట్రము మరియు ఇంకొకరు ...... ప్రతివాది

## తీర్పు

**రాజేష్ బిందాల్, న్యాయమూర్తి**

1. 16-05-2017న అలహాబాద్ హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వు ఈ కోర్టులో సవాలు చేయబడినది. ప్రస్తుత అప్పీలుదారు హాజరు కావాలని సి.ఆర్.పి.సి.సెక్షన్ 319 క్రింద దాఖలు చేసిన దరఖాస్తును పై ఉత్తర్వు ద్వారా కొట్టివేస్తూ 15-03-2017 నాటి ఉత్తర్వును సవాలు చేస్తూ రెండవ ప్రతివాది ద్వారా క్రిమినల్ పిటిషను దాఖలు చేయబడినది.

2. ఆక్షేపించబడిన ఉత్తర్వు ద్వారా 15-03-2017 నాటి ఉత్తర్వును రద్దు చేస్తూ , హైకోర్టు ఈ అంశాన్ని తాజా పరిశీలన కోసం ట్రయల్ కోర్టుకు తిరిగి పంపినది.

3. అప్పీలుదారులు 2003 సంవత్సరములో తన పనిముట్లు తయారీ వ్యాపారాన్ని స్థాపించినట్లుగా , అప్పీలుదారుని విద్యావంతుడైన న్యాయవాది నివేదించారు. రెండవ ప్రతివాది ద్వారా తన సోదరుడు బుచ్చిబాబు హత్యకు సంబంధించి ఫిర్యాదు దాఖలు చేయబడిన అందులో అతను అప్పీలుదారుని సంస్థలో పని చేస్తున్నట్లు చెప్పబడినది సదరు ఫిర్యాదు ఆధారంగా , గుర్తు తెలియని వ్యక్తులపై ఎఫ్.ఐ.ఆర్. నెం.480/2013 నమోదు చేయబడినది. ఫిర్యాదుకు సుమారు రెండు నెలల తర్వాత , అప్పీలుదారునికి వ్యతిరేకంగా తప్పుడు ఆరోపణలు చేస్తూ మృతుని భార్య ఘజియాబాద్, పోలీసు సూపరిడెంటుకు ఫిర్యాదు ఇచ్చెను. దర్యాప్తు అధికారి ద్వారా అప్పీలుదారునికి నోటీసులు జారీ చేయబడినవి. అతనిచే , కోరబడిన

మొత్తం సమాచారము ఇవ్వబడినది దర్యాప్తులో , రాజేష్ కుమార్ అను పేరు గల వ్యక్తి ఆరోపించబడిన హత్యకు ప్రత్యక్ష సాక్షిని పోలీసు గుర్తించారు , క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ , సెక్షన్ 164 క్రింద అతని వాంగ్మూలము నమోదు చేయబడినది. అప్పీలుదారునిపై ఫిర్యాదు చేసటప్పుడు , పైన పేర్కొన్న వాస్తవం , ఫిర్యాదిచే దాచి పెట్టబడింది. దర్యాప్తు ముగిసిన తర్వాత , పన్నెలాల్ ఉరఫ్ పన్నాలాల్ మరియు జాంబిర్ సింగ్ అను పేర్లు గల ఇద్దరు వ్యక్తులపై పోలీసు ఆరోపణల పత్రం దాఖలు చేయబడింది. అప్పీలుదారుడు ప్రాసిక్యూషన్ సాక్షిగా జాబితా చేయబడెను. విచారణ సందర్భంలో అనేక సాక్షుల వాంగ్మూలములు నమోదు చేయబడినవి. అప్పీలుదారుడు కూడా పి.డబ్ల్యు-6గా పరీక్షించబడినాడు. సాక్షులలో ఏ ఒక్కరూ అప్పీలుదారునికి వ్యతిరేకంగా వాంగ్మూలం ఇవ్వలేదు. అప్పీలుదారుని పి.డబ్ల్యు-6గా వాంగ్మూలము నమోదు చేసిన తర్వాత, పి.డబ్ల్యు-1, పి.డబ్ల్యు-2ల యొక్క కేవలం కొన్ని అస్పష్టమైన మౌఖిక ఆరోపణల ఆధారంగా, ఫిర్యాదిచే, అప్పీలుదారుని, నిందితునిగా హాజరు కావాలని , సి.ఆర్.పి.సి., సెక్షన్ 319 కింద ఒక దరఖాస్తు దాఖలు చేసెను. వాదనలు వినిన తర్వాత , 15-03-2017 తేదీ ఉత్తర్వు ద్వారా , సదరు దరఖాస్తును, విచారణ కోర్టు కొట్టివేసింది. పైన పేర్కొన్న ఉత్తర్వే , ఈ కోర్టులో ప్రస్తుత అప్పీలులో సవాలు చేయబడినది.

4. అప్పీలుదారుని తరపున విద్యావంతుడైన న్యాయవాది లేవనెత్తిన, వాదన ఏమంటే, కేసును కొత్తగా విచారణ కొరకు తిరిగి పంపటంలో హైకోర్టు వైఖరి సరైంది కాదని , అనేక మంది సాక్షుల వాంగ్మూలాల రూపంలో సాక్ష్యము అందుబాటులో, ఉన్న సాక్ష్యమును , సి.ఆర్.పి.సి, సెక్షన్ 319 కింద పై సమన్లు జారీ చేయటానికి అప్పీలుదారునిపై కేసు ఉన్నదాయని మదింపు చేయవాల్సింది. కేవలం అనుమానం ఆధారంగా అదనపు నిందితుని హాజరు కావాలని కోరజాలరు ఒక వ్యక్తికి వ్యతిరేకంగా కోర్టులో సమర్పించిన సాక్ష్యము నుండి అందుబాటులో ఉన్న మరియు అతని దోషిత్వ నిర్ణయమునకు చేర్చు బలమైన మరియు ఖచ్చితమైన సాక్ష్యము ఉన్నప్పుడు మాత్రమే అటువంటి అధికారమును వినియోగించ వచ్చును. దీనిని యాధృచ్ఛికమైన మరియు సరియైన సంబంధలు లేకుండా వినియోగించరాదు.

5. పైన పేర్కొన్నవి లేని పక్షములో , హైకోర్టు జారీ చేసిన ఆక్షేపించబడ్డ ఉత్తర్వు రద్దు చేయుటకు అర్హమైనది మరియు దరఖాస్తును కొట్టివేస్తూ విచారణ కోర్టు జారీ చేసిన ఉత్తర్వును సమర్ధించవలెను. తన వాదనలకు మద్దత్తుగా , ఈ కోర్టు యొక్క , హర్ధిప్ సింగ్ మరియు ఇతరులు వర్సెస్ పంజాబు రాష్ట్రము మరియు ఇతరులు , (2014)కి ఎస్.సి.సి.92 ; మహమ్మద్ షఫి వర్సెస్ మహమ్మద్ రఫీక , (2007)14

ఎస్.సి.సి.544, సాగర్ వర్సెస్ యు.పి. రాష్ట్రము మరియు ఇంకొకరు ; (2022)6 ఎస్.సి.సి.389; కైలాష్ వర్సెస్ రాజస్థాన్ రాష్ట్రము మరియు ఇంకొకరు (2008)14 ఎస్.సి.సి.51, తీర్పులపై ఆధారపడెను.

6. మొత్తము సాక్ష్యము ముగిసినందున , విచారణ ముగింపు దశలో అదనపు నిందితునిగా అప్పీలుదారుని హాజరుకావాలని , ఫిర్యాదిచే దరఖాస్తు దాఖలు చేయబడిందని , కూడా ఆయన నివేదించారు. 06-10-2017 నాటి ట్రయల్ కోర్టు తీర్పులో , ఆరోపణ పత్రము (చార్జిషీటు) ఏ నిందితునిపై దాఖలు చేయబడిందో , వారు కూడా నిర్దోషులుగా ప్రకటించారు. ట్రయల్ కోర్టులో ప్రాసిక్యూషన్ ప్రవేశ పెట్టిన అస్పష్టమైన సాక్ష్యం ఆధారంగానే అప్పీలుదారుని హాజరు కావాలని కోరబడింది.

7. మరోవైపు, అదనపు నిందితునిగ్గా అప్పీలుదారు హాజరు కావాలనుటకు అతనిపై స్పష్టమైన కేసున్నదని, ప్రభుత్వము మరియు ఫిర్యాదీ తరపు న్యాయవాది నివేదించారు. ట్రయల్ కోర్టు తనకున్న అధికారపరిధిని వినియోగించుటలో విఫలమైనది. నిస్సందేహంగా , హైకోర్టు దాన్ని సరిచేయవల్సి ంది, కానీ ఆ కేసును వెనకకి పంపింది. ఇంతకు ముందే , రికార్డులో ఉన్న సాక్ష్యాన్ని పరిగణించవల్సింది. అలా ఉంటే, ఇతర నిందితునితోపాటుగా అప్పీలుదారు కూడా విచారణను ఎదుర్కొని ఉండేవాడు , లేక విడిగా కూడా విచారించబడేవాడు. కానీ , ఆరోపణ పత్రము ఎవరిపై దాఖలైందో అటువంటి నిందితులు , 06-10-2017 తీర్పు ద్వారా నిర్దోషులను వాస్తవం, వివాదంలో లేదు.

8. కక్షిదారుల పక్షాన హాజరైన విద్యావంతులైన న్యాయవాదుల వాదనలను విని, మరియు పేపర్ బుక్ ను పరిశీలించాము.

9. సి.ఆర్.పి.సి, సెక్షన్ 319 క్రింద అధికారపరిధి అమలు చేయడానికి సంబంధిత చట్ట నియమాలు సరియైనవిగా స్థిరపడినవి .

10. హర్ దీప్ సింగ్ మరియు ఇతరులు (పైన పేర్కొన్న) కేసులో రాజ్యాంగ ధర్మాసనం ఈ క్రింది విధంగా అభిప్రాయపడినది:

“105. సి.ఆర్.పి.సి.సెక్షన్ 319 క్రింద అధికారం ఒక విచక్షణాధికారము మరియు ఒక అసాధారణ అధికారము. కేసు పరిస్థితులు బలపర్చిన సందర్భాలలో మాత్రమే ఉపయోగించాలి. మేజిస్ట్రేటు లేదా సెషన్సు జడ్జి మరో వ్యక్తి కూడా నేరానికి పాల్పడి ఉండవచ్చునని

అభిప్రాయ పడినందున దీనిని అమలు చేయకూడదు. కోర్టు ముందుంచిన సాక్ష్యమును బట్టి ఒక వ్యక్తికి వ్యతిరేకంగా బలమైన మరియు ఖచ్చితమైన సాక్ష్యము లభించినపుడు మాత్రమే అటువంటి అధికారాన్ని వినియోగించవలెను మరియు యాద్రిచ్చికమైన మరియు సరియైన సంబంధాలు లేకుండ అమలు చేయవలెను.

“106.అందువలన, కోర్టు ముందించిన సాక్ష్యాల నుండి ప్రాథమికంగా మాత్రమే కేసును రుజువు చేయవల్సియున్నటికీ, క్రాస్ ఎక్సామినేషన్ మీద పరీక్షించాల్సిన అవసరం లేనప్పటికీ , అతని ప్రమేయం యొక్క సంభావ్యతకు దగ్గరగా ఉండటానికి చాల బలమైన సాక్ష్యము కావలెనని మేము నమ్ముతున్నాము. వినియోగించవల్సిన పరీక్ష అనేది , ఆరోపణ చేసే సమయంలో వినియోగించినట్లుగా ప్రాథమికంగా ఉన్న కేసు కన్నా ఎక్కువ , కానీ సాక్ష్యముఅసంతృప్తికరంగా ఉంటే, ఖండి ంచకుండాపోతే, దోషిత్వ నిర్ణయానికి దారి తీయును. అటువంటి సంతృప్తి లేనప్పుడు, సి.ఆర్.పి.సి. సెక్షన్ 319 కింద అధికారాన్ని వినియోగించకుండా ఉండాలి.”

(ప్రాధాన్యత ఇవ్వబడింది )

11. సాగర్ (పైన పేర్కొన్న) కేసులో ఈ విషయం క్రింది విధంగా పేర్కొనబడినది:

“9. కోడ్ లోని సెక్షన్ 319 కింద అధికారం వివేచనాత్మమైన మరియు అసాధారణమైన అధికారమనియూ మరియు దానిని మితంగా అమలు చేయాలని , మరియు ఆరోపణ యొక్క పరిస్థితులు ఆదేశించినా మరియు పైన పేర్కొన్న నోటిసు వంటి కీలమైన పరీక్షను వర్తింపు చేయాల్సిన సందర్భంల్లో వినియోగించాలని , రాజ్యాంగ ధర్మాసనం హెచ్చరించింది అభియోగాన్ని రూపొందించే సమయంలో ఉపయోగించినట్లుగా ప్రాథమిక ఆరోపణ కన్నా ఎక్కువ , కానీ సాక్షులు సంత్రుప్తికరంగా లేకుండా ఖడించినట్లయితే దోషిగా నిర్ణయమునకు దారి తీయును”

12. హారదీప్ సింగ్ మరియు ఇతరులు (పైన పేర్కొన్న) కేసులో ఈ కోర్టు యొక్క రాజ్యాంగ ధర్మాసనం నిర్ధేశించిన చట్టము యొక్క శాసనముపై ప్రాసిక్యూషన్ ఇంతకు ముందే రికార్డులో ప్రవేశ పెట్టిన సాక్ష్యమును పరిగణించినట్లయితే , అది అనుమానాన్ని దాటిపోదు. సంఘటనకు ప్రత్యక్ష సాక్షి లేదు. పి.డబ్ల్యు.2 (మృతుని సోదరుడు) పేర్కొన్న దంతా ఏమంటే, అప్పీలుదారునితో మేనేజరుగా పని చేస్తున్న మృతుడు ఫిర్యాదిచే భాగస్వామియని చెప్పినప్పటికీ , అప్పీలుదారునికి , మృతునికి మధ్య డబ్బు విషయంలో కొంత వివాదం ఉన్నది. సి.ఆర్.పి.సి. సెక్షన్164 కింద పోలీసు , ఏ రాజేష్ శర్మ అనువాని

వాంగ్మూలం నమోదు చేసారో , ఆయన కూడా , పి.డబ్ల్యు.5గా కోర్టులో హాజరౌతు , దాని నుండి ఉపసంహరించుకున్నారు. వేరే ఇతర తప్పుడు కేసులో ఉన్నట్లు బెదిరించి పోలీసుచే నమోదు చేయబడిందని ఆయన పేర్కొన్నారు. అప్పీలుదారుని వైపు అతను కూడ వేలెత్తి చూపలేదు. బదులుగా హత్య తర్వాత మృతుని ఇంటిని , సందర్శించిన మొదటి వ్యక్తి ఆయనే. మృతుని కుటుంబంలో అతను పార్ట్–టైం వంట మనిషిగా పనిచేస్తున్నాడు. ఎటువంటి ఆధారాలు తీసుకురాకుండా , మృతుని వితంతువు భార్య, ఏఇతర శత్రువు లేనందువలన , తన భర్త హత్యనా అప్పీలుదారుడే చేసినట్లు తన గట్టి నమ్మకమని పేర్కొన్నది ఘటన స్థలిలో లేనట్టి , పి.డబ్ల్యు–1గా హాజరైన మృతుని సోదరులలో ఒకరైన , ఒకరు అప్పీలుదారునికి వ్యతిరేకంగా ఒక్క మాట కూడా అనలేదు.

13. నేరంలో, అప్పీలుదారుని ప్రమేయాన్ని రుజువ్ చేయటానికి , సి.ఆర్.పి.సి. సెక్షన్ 319 కింద అధికార వినియోగంలో , అదనపు నిందితుని పిలించడానికి , ఈ కోర్టు నిర్ధేశించిన చట్టం దృష్ట్యా పరిశీలించినట్లయితే పైన పేర్కొన్న ఆధారములు సరిపోవు.

14. యావత్తు సాక్ష్యము ముగిసిన తర్వాత మరియు రికార్డులోని ఆధారములు ఆరోపిత నిందితునికి వ్యతిరేకంగా పరిశీలించినా, 15-03-2017 తేదీ నాటి తీర్పు ద్వారా, ట్రయల్ కోర్టు వారిని నిర్ధోషులుగా పేర్కొన్నది. ఆరోపణ పత్రము దాఖలు చేయబడిన నిందితుని నేరస్తుడుగా శిక్షించడానికి , ప్రవేశపెట్టిన ఆధారములు కూడా సరిపోవు.

15. కక్షిదారుల కొరకు హాజరైన ప్రాజ్ఞ న్యాయవాది లేవనెత్తిన , వాదనలలో ఒకటి , ప్రస్తుత కేసులో , అదనపు నిందితునిగా అప్పీలుదారుని పిలవటానికి , హైకోర్టు కేసు వున్నదా అని కనుగొనటానికి సాక్ష్య రూపంలో కక్షిదారులు సమర్పించిన ఆధారాలను గుణగణము చేసే బదులు , తాజాగా పరిశీలిన కొరకు , ఈ విషయాన్ని విచారణ కోర్టుకు త్రిప్పిపంపినది . ఇటువంటి విషయాలలో , ట్రయల్ కొరకు వెనుకకు పంపటం అనేది కేవలం వ్యాజ్యాన్ని సాగదీయడమే అవుతుంది. దరఖాస్తును తిరస్కరించడానికి ట్రయల్ కోర్టు ఇచ్చిన కారణాలు సరిపోవని మాత్రమే హైకోర్టు నమోదు చేసింది. జాప్యతను నివారించడానికి హైకోర్టు ఆధారాలను పరిశీలించి , అదనపు నిందితుని పిలువటానికి కేసనేది ఉందనుటలో అభిప్రాయం వ్యక్తం చేసినట్లయితే అది సరియైన అధికార వినియోగంగా ఉండేది. ఆవిధంగా జారీ చేసిన ఉత్తర్వులలో

ట్రయల్ కోర్టు ఏకారణాలైతే నమోదు చేసిందో , అవి హైకోర్టు సంతృప్తి మేరకు లేకపోవచ్చును , కానీ పునర్విమర్శ అధికారంలో ఆ పొరపాట్లను సరిచేసి ఉండవల్సింది.

16. పైన పేర్కొన్న కారణాలపై , ప్రస్తుత అప్పీలు అనుమతించబడింది. హైకోర్టు జారీ చేసిన ఆక్షేపిత ఉత్తర్వు రద్దు చేయబడింది , ఫిర్యాదీ దాఖలు చేసిన , అప్పీలుదారుని అదనపు నిందితునిగా పిలువాలను దరఖాస్తు కొట్టివేయబడినది.

.....న్యాయమూర్తి
[అభయ్ ఎస్.ఓకె]

.....న్యాయమూర్తి

[రాజేష్ బిందాల్ ]

న్యూఢిల్లీ;
01-03-2023.